
www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 29 | నవంబర్ | 2025
పేజీలు : 8

## మనువాదంపై తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు పూలే

-బాగం హేమంతరావు



2 లో

# బేరసారాలు.. రాయబారాలు..!

-జోరుగా 'పంచాయతీ' సంప్రదింపులు
-రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల ప్రక్రియ
-సర్పంచ్‌కి 157 నామినేషన్లు , వార్డులకు 325









**ప్రజాపక్షం/ ఖమ్మం :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తొలి విడతకు సంబంధించి నామినేషన్లకు నేటితో గడువు ముగియనుంది. శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి బేరసారాలకు తెర లేసింది. ప్రత్యర్థులను తమ వైపుకు తిప్పుకునేందుకు బరిలో నిలిచిన, నిలవాలనుకున్న అభ్యర్థులు సామ దాన బేద దండోపాయాలను ప్రయోగిస్తున్నారు. కులం, మతం, బంధుత్వం, పార్టీలను వివరిస్తూ తమ పక్షంలో చేర్చుకునేందుకు ప్రయత్నించడంతో పాటు ఆర్థిక పరమైన ఆశ చూపుతున్నారు. తమ వైపుకు వచ్చినందుకు కొంత, బరిలో నుంచి తప్పుకునేందుకు, ఓట్లు వేసేందుకు ఇలా రక రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. బంధువులు, స్నేహితుల ద్వారా రాజీ సమాచారాన్ని పంపిస్తూ ఎలాగైనా

మిగతా 2లో..

## దేవాలయం పక్కన మద్యం దుకాణమా..?



-ఎక్సైజ్ శాఖ అనుమతులు ఎలా...?
-మద్యం షాపు ఏర్పాటును ఉపసంహరించుకోవాలి : బిజి క్లెమెంట్

**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మంలో జమ్మిబండ అంటే తెలియని వారు ఉండరు. దసరా ఉత్సవాలు ఇక్కడ అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. లక్ష్మి నర్సింహా స్వామి గుట్ట ఖమ్మంలోని ప్రముఖ దేవాలయాలలో ఒకటి. ఖమ్మం జెడ్పి సెంటర్‌కు అతి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో వైన్ షాపు ఏర్పాటుకు సర్వం సిద్ధమవుతుంది. ప్రతి ఏడాది దసరా నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా పాలపిట్ట దర్శనానికి జమ్మిబండ ప్రసిద్ధి. అటువంటి జమ్మిబండ ప్రహరీ గోడను అనుకుని మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తున్నారు.అంతే కాదు ఖమ్మం నగరంలో అత్యంత రద్దీగా ఉండే రోడ్లలో బోనకల్ రోడ్డు ఒకటి. ఈ రోడ్డులో 24 గంటలు ట్రాఫిక్ ఉంటుంది. సమీపంలోనే రెండు విద్యా సంస్థలతో పాటు ఒక సినిమా థియేటర్ కూడా

మిగతా 2లో..

## స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ



-ఎంసిసి ఉల్లంఘన పట్ల కఠినంగా వ్యవహరించాలి
-ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
-సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళిచరణ్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛ న్యాయబద్ధ నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామరావు తెలిపారు. కలెక్టరేట్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామరావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎక్కడ చిన్న పొరపాటు జరగడానికి ఆస్కారం ఇవ్వవద్దన్నారు. ఎన్‌సిసి నిబంధనలు ఉల్లంఘనలు జరగకుండా చూడాలని అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నిస్తారని దీనిని నిరోధించేందుకు పక్క నిఘా పెట్టాలన్నారు. అభ్యర్థుల ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ, బ్యాలెట్ పేపర్, ప్రింటింగ్ మెటీరియల్

మిగతా 2లో..

# బేరసారాలు.. రాయబారాలు..!

(మొదటిపేజీ తరువాయి)

గెలవాలని అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. పార్టీ గుర్తులు లేకపోవడంతో స్థానికంగా వివిధ పార్టీల మధ్య అవగాహన కుదురుతుంది. సర్పంచ్, ఉప సర్పంచ్ రాబోయే ఎన్నికలకు సంబంధించిన పదవులను కూడా పంచుకుంటూ ఒక అవగాహనతో ఎన్నికలను ముందుకు నడిపిస్తున్నారు. కొందరు అభ్యర్థులైతే తాము భూరి విరాళాలను ఇస్తామని, దేవాలయాలకు భూములు ఇస్తామని మేనిఫెస్టోలను విడుదల చేస్తున్నారు. కొందరు అభ్యర్థుల హామీలు ఆకాశాన్ని దాటుతున్నాయి. నామినేషన్ల ప్రక్రియ పూర్తయితే ఆయా గ్రామ పంచాయతీల్లో బలాబలాలపై ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉంది. లేదు కాదంటూనే ఈ దఫా కూడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భారీగానే ఖర్చు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.



**రెండవ రోజు జోరుగా నామినేషన్లు :**

రెండవ రోజున తొలి దశకు సంబంధించి 192 గ్రామ పంచాయతీలకు గాను 157 నామినేషన్లు దాఖలయ్యాయి. కొణిజర్లలో 13, రఘునాథపాలెంలో 28, వైరాలో 18, బోనకల్‌లో 22, చింతకానిలో 16, మధిరలో 27, ఎర్రుపాలెంలో 33 సర్పంచ్ అభ్యర్థులకు నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం తొలి విడత ఎన్నికలకు సంబంధించి రెండు రోజుల్లో 257 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక వార్డులకు సంబంధించి కొణిజర్లలో 10, రఘునాథపాలెంలో 57, వైరాలో 28, బోనకల్‌లో 58, చింతకానిలో 85, మధిరలో 48, ఎర్రుపాలెంలో 39 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటి వరకు ఏడు మండలాల పరిధిలోని 1740 వార్డులకు గాను రెండు రోజుల్లో 374 నామినేషన్లు దాఖలయ్యాయి.

# మనువాదంపై తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు పూలే

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తరతరాలుగా ప్రజలను అజ్ఞానం నుంచి దోపిడీ చేస్తున్న మనువాదంపై సామాజిక తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు మహాత్మా జ్యోతిబాపూలే అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ గిరిప్రసాద్ భవన్‌లో శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే 129వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఆధిపత్య వర్గం మను స్మృతి దేశంలో ప్రజలను శుద్రులు, అతి శుద్రుల పేరుతో చదువుకు దూరం చేసిందని వారికి విజ్ఞానం అందుకుండా చేసిందన్నారు. దోపిడీ అణిచివేతకు గురవుతున్న శుద్రుల, అతి శుద్రులను మహిళలను చైతన్యవంతుల్ని చేయడానికి నాటి సామాజిక కట్టుబాట్లను ఎదిరించి 1948లో విద్యా బోధన కోసం పాఠశాలను ప్రారంభించారన్నారు.ఇందు కోసం పూలేతో పాటు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే అనేక అవమానాలను భరించారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని బిఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం పోరాడారన్నారు. యదృశ్చికమైన 1948లో కారల్ మార్క్స్ పెట్టుబడిదారి దోపిడీకి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటం చేయాలని కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను విడుదల చేశారు. సరిగ్గా ఆ కాలంలోనే మన దేశంలో జ్యోతిరావు పూలే మనుధర్మంపై పోరాటం చేస్తూ శుద్రులు, అతి శుద్రులు, మహిళలకు ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించారన్నారు. పూలే జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, బిసి హక్కుల సాధన కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరావు, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి నిర్మల, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు పేరబోయిన మోహన్‌రావు, గాయకులు దాసరి రాము, నాయకులు జ్వాలా నర్సింహారావు, నంబూరి శంకర్‌రావు, వాడపల్లి యాకయ్య, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణ

(మొదటిపేజీ తరువాయి)



మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించేందుకు డిఆర్‌వో ఆధ్వర్యంలో వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘనపై ఫిర్యాదు చేసేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెం. 1077 పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఎన్నికల ప్రచారాన్ని తహసీల్దార్, ఆర్డీవో రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలన్నారు. సిపి సునీల్ దత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్‌వో పద్మశ్రీ, జెడ్పి సిఈవో దీక్షారైనా, డిఆర్‌డివో సన్యాసయ్య, డిపివో ఆశాలత, డిపిఆర్‌వో ఎంఏ గౌస్, డిఎస్‌డివో సునీల్‌రెడ్డి, డిఈవో చైతన్య జైని, ఆర్డీవో వెంకటరమణ, సిపివో శ్రీనివాస్, డిసివో గంగాధర్, ఆర్డీవో నర్సింహారావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, డిప్యూటీ సిఈవో నాగపద్మజ, డిఎల్‌పివో రాంబాబు, ఈడిఎం దుర్గాప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్‌ను పరిశీలించిన పరిశీలకులు :**

పంచాయతీ ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము, ఎంసి ఎంసి సెల్, మీడియ సెంటర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్గడే కాళీచరణ్ సుదమరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధనలను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్‌డివో సన్యాసయ్య, డిపివో ఆశాలత, డిపిఆర్‌వో ఎంఏ గౌస్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు మురళీకృష్ణ, రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ సమావేశాలను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఏన్కూరు :** ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా కమిటి విస్తృత సమావేశాలు కల్లూరు నందు జరుగుతున్నాయని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మా చేతులపై విస్తృత సమావేశాల గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విస్తృత సమావేశాలకు ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూల వెంకట్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా దుర్గాభవానీ తదితరులు హాజరవుతారని తెలియజేశారు. సమావేశంలో విద్యారంగం, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని, కావున ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బానోతు రామచంద్, మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు వి.శ్రీదేవి, జె.పుల్లయ్య, యుటిఎఫ్ నాయకులు శంకర్ రావు, ఎం.నాగేశ్వరరావు, వర్ధీనియా, హాతీరామ్, శ్రీధర్, రవి కిరణ్, చంద్ర ప్రకాష్, శ్యాం కుమార్, భీమ్ సింగ్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం పక్కన మద్యం దుకాణమా..?

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. అటువంటి చోట బార్ షాపు ఏర్పాటు చేయడంపై స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. దేవాలయం పక్కనే మద్యం షాపు ఏర్పాటు విషయమై ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ శాఖ స్పందించక పోవడంతో జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని మద్యం దుకాణం ఏర్పాటును రద్దు చేయాలని కోరుతున్నారు. గతంలో మద్యం షాపుల ఏర్పాటుపై ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనప్పుడు పలుమార్లు మార్చిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు కూడా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పక్కనే విద్యాలయాలు అత్యంత రద్దీ గల రోడ్డులో మద్యం షాపు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**మద్యం షాపు ఏర్పాటును ఉపసంహరించుకోవాలి : బిజి క్లెమెంట్**

జమ్మిబండ దగ్గర ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాన్ని తక్షణం వేరే ప్రాంతానికి మార్చాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ డిమాండ్ చేశారు. దేవాలయం పక్కన మద్యం షాపు ఏర్పాటు చేయడం భక్తులకు ఇబ్బంది కరంగా మారుతుందని సమీపంలో రెండు విద్యాలయాలు ఉన్నాయని అన్నింటికి మించి అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని ఆయన తెలిపారు. ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదని స్థలం మార్చకపోతే ఆందోళన చేపడతామని ఎట్టి పరిస్థితుల్లోనూ దేవాలయం పక్కన మద్యం షాపును అంగీకరించబోమని క్లెమెంట్ హెచ్చరించారు.

# సిపిఐ అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రఘునాథపాలెం మండలంలో సిపిఐ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్‌కె జానిమియా ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు..రేపు కాల్వొడ్డు మున్నేరు వంతెనపై ట్రాఫిక్ ఆంక్షలు

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** కాల్వ ఒడ్డు మున్నేరు వంతెనపై తీగల వంతెన నిర్మిస్తున్న నేపథ్యంలో పాత వంతెనపై భారీ యంత్రాలు ఏర్పాటు చేస్తుండటంతో 29, 30 వ తేదీలలో రెండు రోజుల పాటు మున్నేరు పాత వంతెనపై రాకపోకలు నిలిపివేస్తున్నట్లు ట్రాఫిక్ సిఐ బెల్లంకొండ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా తేదీలలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వాహనదారులు దీనిని గమనించి ప్రత్యామ్నాయ్య మార్గల ద్వారా రాకపోకలు సాగించాలని ఆయన సూచించారు. ప్రజలు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

# జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ఏన్కూర్ విద్యార్థులు




**ప్రజాపక్షం/ఏన్కూరు :** స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల బాలికలు, కస్తూరిబా బాలికల విద్యాలయ బాలికలు తెలంగాణ ఎల్లాస్ ఇంగ్లీష్ ఒలపియాడ్ పోటీల్లో మండల స్థాయిలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జూనియర్, సీనియర్ విభాగాల నుంచి వారు ఎంపిక అయ్యారు. బాలిక ఉన్నత పాఠశాలకు చెందిన పి మనోజ్ఞ (8) ఎస్.కె సౌమ్య నౌషిన్ (9) లు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బాలికలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మ, గైడ్ టీచర్ లత అభినందించారు. కస్తూరిబా బాలికల విద్యాలయం నుండి రాజేశ్వరి, నందిత, శ్వేత, జిషిత నాయక్ ఎంపికయ్యారు. విద్యార్థులను కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లావణ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కట్ట పద్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా విస్తృత సమావేశాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యమాలు ఉదృతం చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యారంగ పరిణామాలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం మార్గాలు లక్ష్యంగా సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 30 న కల్లూరు లో జరిగే జిల్లా కమిటి విస్తృత సమావేశం లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షురాలు జ్యోతి, ప్రధాన కార్యదర్శి తొర్తి గురవయ్య, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థులను గెలిపించండి : దండి



**ప్రజాపక్షం/చింతకాని :** సిపిఐ అభ్యర్థులను గెలిపించి గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. శుక్రవారం చింతకాని మండలం బస్వాపురం గ్రామపంచాయతీ సిపిఐ సర్పంచి అభ్యర్థి ఆవుల నర్సింహారావు నామినేషన్ సందర్భంగా గ్రామంలో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడుతూ బస్వాపురం గ్రామం సిపిఐ కంచుకోట అని తిరిగి సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. గ్రామల్లో మౌలిక వసతులు , గ్రామాభివృద్ధి కేవలం కమ్యునిస్టులతోనే సాధ్యమన్నారు.అనంతరం అభ్యర్థి ఆవుల నర్సింహారావు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి మార్గం శ్రీను, నాయకులు రాసాల మోహన్‌రావు, బొడ్డు కొండలరావు, బద్దల నర్సింహారావు, చంద్రకాని రామ్మూర్తి, పెద్ద వెంకటి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ దీక్షాదివస్




**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ చేపట్టిన అమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజును పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర సమితి దీక్షాదివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. 2009 నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కేసిఆర్ చచ్చుడో అనే నినాదంతో అమరణ నిరాహార దీక్ష చేపట్టాడు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా రంగధామం పల్లిలో ఏర్పాటు చేసిన దీక్షా స్థలి వద్దకు చేరుకునే లోపే పోలీసు బలగాలు కేసిఆర్‌ను చుట్టుముట్టి ఖమ్మం తరలించాయి. ఖమ్మం జైలులో కూడా దీక్ష కొనసాగించడంతో అతనిని ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి తరలించారు. రక్తంలో పోటాషియం సోడియం తగ్గడంతో ప్రాణానికి ప్రమాదమని వైద్యులు ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడితేనే దీక్ష విరమిస్తానని ఆయన ప్రకటించారు. దీక్ష విరమణ, విద్యార్థుల ఆందోళన తదితర అంతర్గత విషయాలను పక్కనపెడితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి డిసెంబర్ తొమ్మిదిన కాంగ్రెస్ కోర్ కమిటీ సమావేశమై తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుపై ఒక ప్రకటన చేసింది. 11 రోజుల సుదీర్ఘ దీక్ష కారణంగా తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని అందుకే ఆ రోజును బిఆర్ఎస్ శ్రేణులు దీక్షా దివస్‌గా నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఖమ్మంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు దీక్షాదివస్ నిర్వహించనున్నట్లు శాసన మండలి సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు ప్రకటించారు. ఉదయం 10గంటలకు ఖమ్మం పెవిలియన్ మైదానం వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తారని ఆయన తెలిపారు. ఉదయం 11 గంటలకు దీక్షాదివస్ ప్రారంభమవుతుందని తాతా మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# గిరిజనుల భూములు లాక్కుంటే చూస్తు ఊరుకోం

**- సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తాం**

**- లంబాడి హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** గిరిజనుల భూములు లాక్కుంటే చూస్తూ ఊరుకోం అని లంబాడి హక్కుల పోరాట సమతి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ అన్నారు. శుక్రవారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని బైపాస్‌రోడ్‌లో గల సర్వే నెంబర్ 136లోని భూమిని రాష్ట్రం బృందం, రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...ప్రభుత్వం అసైండ్‌మెంట్ పట్టా ఇచ్చిన భూమిలో సాగు చేస్తున్న మామిడి, ఆయిల్‌ఫామ్ మొక్కలను అధికారులు బలవంతంగా తీసివేసి భూమిని తీసుకోవడం సరికాదన్నారు. 45 ఏండ్ల కిందట ఇచ్చిన భూమికి పట్టాదారు పాస్‌పుస్తకం వచ్చిందని, రైతుల ఖాతాలో రైతుబంధు నగదు సైతం పడుతుందన్నారు. కానీ ఇప్పుడు ఇది ప్రభుత్వ భూమి ఎలా అయ్యిందని ప్రశ్నించారు. 2010లోను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కోవాలని చూసిందని, ఇప్పుడు మరోసారి అదే ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. తమ భూమిని కాపాడుకోవలనుకన్న గిరిజనులపై అక్రమ కేసులు పెట్టడం బాధకరం అన్నారు. గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్న బాలాజీ అనే రైతుని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. తక్షణమే గిరిజనుల భూమిని తిరిగి వారికి ఇచ్చి, పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయలు ముట్టిడిస్తాం అన్నారు. అలాగే గిరిజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసలు తెలుపుతాం అన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలలో గుణపాఠం చెబుతాం అని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఎలాంటి అంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గస్తీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీరా సుశీలబాయి, జిల్లా నాయకులు ధర్మసోత్రం దశరథ్‌నాయక్, గుగులోత్ కుషనాయక్, నెహ్రూ నాయక్, జర్పుల లచ్చునాయక్, లకావత్ నాగేశ్వరరావు, గిరిజన రైతు బానోత్ కృష్ణ, స్తానిక గిరిజనులు బానోత్ గడ్డా, వీరన్న, బానోత్ మోహన్, కృష్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మణికంఠ



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామానికి చెందిన పోట్లపల్లి మణికంఠ ఎంపికయ్యాడు. త్వరలో రాజస్థాన్‌లో జరిగే జాతీయ స్థాయి క్రికెట్ పోటీలో రాష్ట్ర జట్టు తరుపున మణికంఠ పాల్గొననున్నాడు. ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మణికంఠ ఎస్‌జిఎఫ్ పోటీలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి హైదరాబాద్‌లో నిర్వహించిన ఎంపికల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడు. చిన్నతనం నుంచే క్రికెట్‌పై మక్కువ పెంచుకున్న మణికంఠ ఆసక్తిని గుర్తించిన తండ్రి పోట్లపల్లి రాజా ప్రోత్సహించాడు. జాతీయ స్థాయికి ఎంపికైన మణికంఠను పలువురు అభినందించారు.

# నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్‌ల స్వికరణ కేంద్రాలను శుక్రవారం అడిషనల్ డిసిపి లా అండ్ ఆడర్ ప్రసాద్‌రావు పరిశీలించారు. రఘునాథపాలెం మండలం కోయచిలక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎన్నికల సిబ్బందితో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను పాటించాలని సూచించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పోలీసు కమిషనర్ సునిల్‌దత్ ఆదేశాల మేరకు ముదిగొండ ప్రజలకు ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. నిర్భయంగా ఓటు వినియోగించుకునే విధంగా పోలీసులు అడగా ఉంటారన్నారు. ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. విధుల్లో ఉన్న పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ప్రజారక్షణ, భద్రత పోలీసుల లక్ష్మన్నారు. గ్రామాల్లో ఘర్షణకు పాల్పడితే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# కుల ధృవీకరణ పత్రాలకు మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర :** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థుల కుల ధృవీకరణ పత్రాలకు మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని మధిర మండల తహశీల్దార్ రాళ్ళబండి రాంబాబు తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మీసేవలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుతో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లేదా నయాబ్ తహశీల్దార్‌ను కలిసిన వెంటనే సర్టిఫికెట్ జారీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఏదైనా సాంకేతిక కారణాలతో సర్టిఫికెట్ జారీ చేయడంలో ఆలస్యం జరిగితే నామినేషన్ పత్రంలోని మూడవ భాగంలో కుల ధృవీకరణకు సంబంధించి తహశీల్దార్ లేదా నాయబ్ తహశీల్దార్ సంప్రదించిన వెంటనే సర్టిఫికెట్ జారీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి నిబంధనల మేరకు అభ్యర్థులు ప్రచారం చేసుకోవాలని, ముందస్తు అనుమతులు లేకుండా మీటింగ్‌లు, రాజకీయ ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించ వద్దని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రూ.50వేలకు మించి నగదు వెంట తీసుకెళ్ల రాదని, తనిఖీల్లో సందర్భంగా అదనపు నగదును గుర్తిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# విత్తన బిల్లు సమావేశంలో పాల్గొన్న రాణాప్రతాప్ సింగ్




**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన రాణాప్రతాప్‌సింగ్ శుక్రవారం హైదరాబాద్‌లో ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్రస్థాయిలో జరిగిన 2025 కేంద్ర ముసాయిదా విత్తన బిల్లుపై రైతు అభిప్రాయ సేకరణలో ఖమ్మం జిల్లా నుండి రైతు నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ వ్యవసాయంగా నూతన పద్ధతులపై చర్చించడం జరిగిందని రాణాప్రతాప్‌సింగ్ తెలిపారు.

# పాలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్, సిపిఎం పొత్తు : కందాళ



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో పాలేరునియోజకవర్గంలో బిఆర్ఎస్, సిపిఎం పొత్తులో వెలుతుందని, మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఖమ్మంరూరల్ మండలంలోని పోలేపల్లిలో గల సీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఇరు పార్టీల ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సమిష్టిగా పని చేసి అధికార పార్టీకి ధీటుగా పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలని సూచించారు. కార్యకర్తలు ఎటువంటి భేషజాలకు పోకుండా సోదర భావంతో మెలిగి ఓట్లు క్రాస్ అవ్వకుండా అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. 21పంచాయతీల్లో 17లో బిఆర్ఎస్, నాలుగు సిపిఎం పోటి చేస్తుందన్నారు. ఇందులో ఎం,వెంకటాయపాలెం, కాచిరాజుగూడెం, పొన్నెకల్లు, ఆరెకోడులో సిపిఎం, మిగత పంచాయతీలలో బిఆర్ఎస్ పోటి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జెడ్పిటీసీ యండపల్లి వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ గుడిబోయిన దర్గయ్య, సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, నాయకులు నంద్ర ప్రసాద్, పి.మోహన్‌రావు, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వడ్లమూడి నాగేశ్వరరావు, సంగయ్య పాల్గొన్నారు.

# జనవాసాల మధ్య వైన్ షాప్ ఏర్పాటు చేయవద్దని వినతి





**ప్రజాపక్షం/ మధిర:** జనవాసాల మధ్య వైన్ షాప్‌ను ఏర్పాటు చేయవద్దని సంబంధిత అధికారులకు ప్రజలు విన్నవించారు. మధిర పట్టణంలోని చెరుకుమల్లి వారి వీధి విజయవాడ రోడ్డులో ప్రార్ధనా మందిరంకు సమీపంలో నూతనంగా వైన్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు, జనావాసాల మధ్య వైన్ షాప్ ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ మధిర మున్సిపల్ కమీషన్ సంపత్‌కుమార్‌కు, స్థానిక ఎక్సైజ్‌శాఖ సిఐకి వినతిపత్రాన్ని శుక్రవారం అందచేశారు.

**నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు విరమించుకోవాలి...**

మధిర పట్టణంలో మద్యం షాపుల టెండర్లలో షాపులు దక్కించుకున్న కొందరు కొత్తగా నివాసాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయడానికి చేస్తున్న ప్రయత్నం మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జనావాసాల మధ్య లేకుండా వైన్‌షాపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాడతామని హెచ్చరించారు.

# జర్నలిస్టుల మహాధర్నాను జయప్రదం చేయండి




-పరిష్కారానికి నోచుకోని జర్నలిస్టుల సమస్యలు
-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ




ప్రజాపక్షం/ ఖమ్మం : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ డిసెంబర్ మూడున హైదరాబాద్ సమాచార శాఖ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు టియుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు జర్నలిస్టులను పట్టించుకో లేదని ఈ ప్రభుత్వ ఏర్పడి రెండేళ్ల కావస్తున్నా పరిస్థితిలో మార్పు రాలేదని ఆయన తెలిపారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంనారాయణ మాట్లాడుతూ పుష్కర కాలంగా జర్నలిస్టు సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రతిసారి జర్నలిస్టుల ప్రస్తావన తేవడం తప్ప చేసింది శూన్యమని ఆయన ఆరోపించారు. అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమ్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు జర్నలిస్టుల సమస్యల గురించి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. దాదాపు మూడేళ్ల గడిచినా అక్రిడేషన్ కార్డులు మంజూరు కాలేదని నూతన పాలసీని ప్రకటిస్తున్నామని చెప్పిన అది జరగ లేదన్నారు. అనారోగ్యాల బారినపడి అనేక మంది జర్నలిస్టులు చనిపోతున్నారని మరి కొందరు అనారోగ్యంతో వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారని ఆయన తెలిపారు. నివాస స్థలాల సమస్య సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉందని ఖమ్మంలో గత ప్రభుత్వం జీవో ఇచ్చి స్థలాన్ని కేటాయించిన రకరకాల సాకులు చూపి జర్నలిస్టులకు పంపిణీ చేయడం లేదని ఆయన తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమాచార శాఖ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాంనారాయణ కోరారు. మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్సనేని వెంకట్రావు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు మామిదాల భూపాల్, మహేందర్, నగర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్, జనార్ధనాచారి, నాయకులు సత్యనారాయణ, ఆలస్యం అప్పారావు, వేణుగోపాల్, శీలం శ్రీనివాస్, కళ్యాణ్, మేడి రమేష్, కమటం శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.

# తేలని మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి..!




ప్రజాపక్షం-నేలకొండపల్లి : నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్ అధిష్టానం కు తలనొప్పిగా మారింది. 30 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్నప్పటికీ ఇంకా అభ్యర్థి ఎంపిక విషయంలో కాంగ్రెస్ తేల్చలేకపోతుంది. సర్పంచ్ స్థానం బీసీ మహిళ కు రిజర్వే చేశారు. మేజర్ పంచాయతీ సర్పంచ్ గిరి కోసం ఆరడజన్ మంది జాబితా ను పరిశీలకుల కు అందించారు. నేలకొండపల్లి కి చెందిన కాంగ్రెస్ నాయకుల మధ్య సఖ్యత లేకపోవటంతో వర్గాలు వారీగా అభ్యర్థుల జాబితా ను అందించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని తల్లి రాధ కు ఇవ్వాలని అధిష్టానం కు దరఖాస్తు చేశారు. మాజీ వార్డు సభ్యురాలు కోటేశ్వరీ, ఓ మెడికల్ షాపు నిర్వహకురాలు, కైలాసపు మాధవి, మాజీ ఉప సర్పంచ్ సతీమణి కృష్ణవేణి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు మామిడి సుభద్ర, ఓ జర్నలిస్టు సతీమణి లు అదిష్టానం వద్ద పరిశీలన లో ఉన్నారు. వీరందరిని ఒప్పించటం పార్టీకి కష్టంగా మారుతుంది. కాగా వీరందరని కాకుండా...రాజకీయాలకు సంబంధం లేకుండా పదవీ విరమణ పొందిన ఓ ఉపాధ్యాయురాలు, ఓ ప్రవేట్ పాఠశాల యాజమాన్యం కు చెందిన ఉపాధ్యాయురాలు ను రంగంలోకి దింపితే ఎలా ఉంటుందని అదిష్టానం ఆలోచిస్తున్నట్లు సమాచారం. సీటు తమకేనంటూ ఎవరికి వారే రహస్య ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లు అయోమయం కు గురవుతున్నారు. నామినేషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది..కానీ అభ్యర్థి మాత్రం ఎంపిక ఇంకా కసరత్తు ప్రారంభంలోనే ఉంది....

**ఇక వార్డుల ఎంపిక ప్రహసమే..**

నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో మొత్తం 14 వార్డుల లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ప్రహసంగా మారింది. రిజర్వేషన్ల వారీగా ఒక్కో వార్డు కు ముగ్గురు నుంచి నలుగురు వరకు పోటీ పడుతున్నారు. పాత,కొత్త కాంగ్రెస్ పేరిట నాయకులు మధ్య వివాదం జరుగుతుంది. సామాజిక వర్గాల వారీగా వార్డుల ను కేటాయించారు. అభ్యర్థుల ఎంపిక కమిటికి పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యంగా నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లోని నాయకుల మధ్య సఖ్యత లేకపోవటంతో సమస్య తీవ్రత పెరుగుతుంది. నాయకులు ఎవరికి వారే రహస్య మంతనాలు చేస్తున్నారు. తనఅనుచరులకు ఇప్పించుకోవాలని ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రత్యర్థి వర్గం ను చిత్తు చేసేందుకు అధికార పక్షంలోనే స్వపక్షం గా ఉందని స్థానిక నాయకులు చర్చించుకుంటున్నారు. మొత్తం మీద వార్డు సభ్యుల ఎంపిక సక్రమంగా జరగాలంటే నాయకులు ఒకే తాటి పైకి రావాల్సి ఉంది....ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే మరి...

**ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి...**

గత రెండు రోజులు క్రితం బీఆర్ఎస్ అభ్యర్థి గా మాజీ ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి ని ఎంపిక చేశారు. దీంతో అప్పటి నుంచే ఆమె ప్రచారం ప్రారంభించారు. పార్టీ నాయకులు, తమ మద్దతుదారులతో రహస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు. గెలుపు కు సహకరించాలని ప్రత్యర్థులను కూడ మద్దతు కోరుతున్నారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని కైవసం చేసుకునేదుకు ప్రతీ కార్యకర్త పని చేయాలని సూచించారు. ఈమేరకు బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకపోతున్నారు. నేలకొండపల్లి కాంగ్రెస్ నాయకుల మధ్య ఏకాభిప్రాయం కు రాకపోతే మేజర్ పంచాయతీ చే జారుకోవాల్సి వస్తుందని స్థానిక పరిస్థితులు కనిపిస్తున్నాయి. మొత్తం మీద నేలకొండపల్లి మేజర్ పంచాయతీ గిరి ఎవరికి దక్కుతుందో...డిసెంబర్ 14 వరకు వేచి చూడాల్సిందే.

# తనికెళ్ల నుంచి సర్పంచ్‌గా సిపిఐ అభ్యర్థి నామినేషన్



ప్రజాపక్షం/కొణిజర్ల : మండల పరిధిలోని తనికెళ్లలో సర్పంచ్‌గా సిపిఐ అభ్యర్థినిగా గడల కళావతి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు మండలంలోని 27 పంచాతీలకు గాను సర్పంచ్ అభ్యర్థులు గురువారం 13 మంది నామినేషన్ వేయగా శుక్రవారం కూడా 13 మంది నామినేషన్ వేశారు. వార్డు సభ్యులుగా గురువారం 9 నామినేషన్ వేయగా శుక్రవారం 10 నామినేషన్ వేశారు. తనికెళ్లలో సర్పంచ్‌గా నామినేషన్ వేసిన కళావతితో గడల భాస్కర్‌రావు, జిల్లా నాయకులు పిచిరావు, తనికెళ్ల గ్రామశాఖ కార్యదర్శి యాసా వెంకటేశ్వరరావుతో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు : ఎస్సై



ప్రజాపక్షం/వైరా: సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినచర్యలు తప్పవని వైరా ఎస్సై పుప్పాల రామారావు ఓ ప్రకటనలో హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దని అన్నారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఏ గ్రూపులైనా ఇలాంటా పోస్టులు షేక్ అయితే ఈ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు వైరా పట్టణ పోలీసులు అన్ని గ్రామాల వాట్సాప్ గ్రూపుల్లో ఉంటూ ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా హద్దు మీరి సోషల్ మీడియాలో విమర్శలు చేస్తే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

# దమ్ము చక్రాలతో బీటీ రోడ్లు ధ్వంసం



ప్రజాపక్షం/కల్లూరు: ట్రాక్టర్ దమ్ము చక్రాలతో బీటీ రోడ్లు ధ్వంసం అవుతున్నా యి. లక్షలాది రూపాయలతో ప్రజల సొమ్ము ద్వారా ప్రభుత్వం నిర్మించిన రహదారులు దమ్ము చక్రాలతో ధ్వంసం చేస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో రబీ వ్యవసాయ పనులు ప్రారంభం కాగా ఈ సీజన్ కు వరి నాట్లు ప్రారంభం కావడం మరికొన్ని గ్రామాలలో వరి నారు పోయడం తయారు చేయడం జరుగుతూ ఉంది. ఈ సమయంలో చంద్రు పట్ల, ఎర్ర బోయినపల్లి, రఘునాథగూడెం, పుల్లయ్య బంజర, కిష్టయ్య బంజర, వాచా నాయక్ తండ, ముచ్చవరం తదితర గ్రామాలలో వరి నాట్లకు సిద్ధం కాగా మరికొన్ని గ్రామాలలో నాట్లు వేస్తున్నారు. దీని వలన ఆయా గ్రామాలలో రాత్రి పొలాల్లో దమ్ములు చేయడం, పగలు ఇండ్ల వద్ద ట్రాక్టర్లను ఉంచడం ఈ విధంగా పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, అధికారుల కండ్లు కప్పి రోడ్లను ధ్వంసం చేస్తున్నారు. లింగాల టు ఎర్రబోయినపల్లి చెన్నూరు టు ఎరబోయినపల్లి రఘునాథ్ గూడెం, చంద్రుపట్ల, ముచ్చవరం, యజ్ఞ నారాయణపురం తదితర గ్రామాల అనుసంధాన రహదారులు ధ్వంసం అవుతున్నాయి. ఈ విషయమై కల్లూరు ఎస్సై హరితను రోడ్లపై తిరుగుతున్న దమ్ము చక్రాలు పై పోలీస్ ప్రత్యేక నిఘాతో వారిని అదుపులోకి తీసుకొని వాహానాలను సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు అప్పజెప్తామని ఎస్ఐ తెలిపారు.

# వసతి గృహాల్లో ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక ప్రణాళికలు



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు, మధిర, డివిజన్ ల పరిధిలోని బిసి 11 సంక్షేమ వసతి గృహాల్లో పదిలో ఉత్తమ ఫలితాలకు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టినట్లు డివిజనల్ అధికారిని ఐ. గేశమ్మ అన్నారు. 10 విద్యార్థులకు శుక్రవారం కల్లూరు లోని బిసి సంక్షేమ వసతి గృహంలో రెండు డివిజన్ల 10 విద్యార్థులకు ప్రేరణ, అవగాహన తరగతులు జరిగాయి. గణితం, ఇంగ్లీషు, సైన్సు, సబ్జెక్టులపై పూర్తిస్థాయి అవగాహన ఆయా సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను ఆశలను నెరవేర్చేందుకు ఉత్తమ ఫలితాలకు కృషిచేయాలని, ప్రతి బిసి వసతి గృహం నుంచి ఉత్తమ విద్యా బోధనకు ఉత్తమ ఫలితాలకు గ్రూపులు వారీగా స్టడీ అవర్లు నిర్వహించి ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నట్లు డివిజనల్ అధికారిని పేర్కొన్నారు. వారం వారం విద్యపై ప్రగతి నివేదిక వసతి గృహ సంక్షేమ అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకొని విద్యను వెనకబడిన వారిని ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా ట్రైని అధికారిని శ్రీజ, ఖమ్మం బిసి సంక్షేమ సహాయక అధికారి వెంగళరావు, కల్లూరు, మధిర , డివిజన్ల పరిధిలో సంక్షేమ వసతి గృహాల అధికారులు శివాని, టి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, శ్రీనివాస్, కిరణ్, వెంకటేశ్వర్లు, కరుణాకర్ లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు ప్రశంసనీయం



ప్రజాపక్షం/భద్రాచలం : పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ భద్రాద్రి చేస్తున్న సేవలు ప్రశంసనీయం అని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటే సంస్కృతి ఎంతో గొప్పదని, నాటిన మొక్కలను సంరక్షిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పంచుతున్నారని చెప్పారు. ప్రతీ ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టి లలిత, పూర్వ అధ్యక్షులు జివిస్ శంకర్ రావు, గోళ్ల భూపతి రావు, పామరాజు తిరుమల రావు, భారతి, రాజేశ్వరి, సామ్రాజ్యం, రత్నం, గరుడా చలం, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి ఈనెల 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున అందుకు సంబంధించిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారంయూనివర్సిటీ ప్రాంగణంలో అన్ని ఇంజనీరింగ్‌తో పాటు పలు శాఖల అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకోవడంతో పాటు భద్రతాచర్యలు కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. శిలాఫలకం ఏర్పాట్లు, అవరణ అభివృద్ధి, అంతర్గత రోడ్లు, మార్గదర్శక బోర్డులు, పార్కింగ్ ప్రదేశం, స్టేజీ నిర్మాణం వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన అత్యంత ప్రాధాన్యత కలిగిందని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పనులు పూర్తి చేయాలన్నారు. సుందరీకరణలో భాగంగా సిఎం పర్యటన నాటికి పనులు పూర్తి కావాలన్నారు. రూట్ మ్యాప్ రూపొందించడంతో పాటు అగ్నిమాపక చర్యలు, ట్రాఫిక్ మళ్లింపు, వైద్యబృందాల నియామకం, విఐపి ప్రోటోకాల్ వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేక సూచనలు చేశారు. ఈ పరిశీలనలో ఆయన వెంట యూనివర్సిటీ ప్రిన్సిపల్ డా. జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమీషనర్ సుజాత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సికెల్ సెల్‌ను ముందుగానే గుర్తిస్తే వ్యాధి నియంత్రణ సాధ్యమే : కలెక్టర్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : సికిల్‌సెల్ తలసీమియా వ్యాధిని ముందుగానే గుర్తించడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న రెండురోజుల పాటు దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. రక్తహీనత లక్షణాలు కనిపించిన ప్రతీ ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇది దీర్ఘకాలిక రక్త సంబంధిత వ్యాధి కావడంతో సమయానికి రక్త పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటిస్తూ నియంత్రణ చేయవచ్చని చెప్పారు. ఈ వ్యాధులపై అవగాహన గ్రామీణ,గిరిజన ప్రాంతాల్లో మరింతగా పెరగాలని, సూలభమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోగుల ఆరోగ్యాల పట్ల సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయితీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు బాధ్యతను మరింతగా పెంచుతాయి : ఎస్‌పి

**- 14 మందికి హెడ్ కానిస్టేబుళ్లగా పదోన్నతి**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పోలీసులు శాఖలో పొందే పదోన్నతులు వారి బాధ్యతను మరింతగా పెంచుతాయని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో 14 మందికి హెడ్ కానిస్టేబుళ్లగా పదోన్నతి లభించింది. ఖమ్మం జిల్లాకు చెందిన వారు పదోన్నతి అనంతరం బదిలై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చేరుకుని ఎస్‌పి కార్యాలయంలో రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి వారిని అభినందించారు. అనంతరం ఎస్‌పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్రమశిక్షణతో కూడిన విధులు నిర్వహించే వారికి మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎస్‌పి వారికి సూచించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఉన్న ఖాళీలను పరిశీలించి వారు పెట్టుకున్న అర్జీల ప్రకారం పోస్టింగ్‌లు కల్పిస్తామని ఎస్‌పి తెలిపారు. అదే విధంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ అధికారులు, సిబ్బందికి యోగా తరగతులు నిర్వహించారు. అనునిత్యం పోలీసులు ఒత్తిడితో కూడిన ఉద్యోగాన్ని చేస్తుంటారని, అలాంటి వారికి యోగా, మెడిటేషన్ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రెహమాన్, సిఐ శివ ప్రసాద్, ఆర్ఐ లాల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# సారపాక సర్పంచ్ అభ్యర్థిగా ధారావత్ చందునాయక్ నామినేషన్



ప్రజాపక్షం/బూర్గంపాడు:మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయితీకి సర్పంచ్ అభ్యర్థిగా ధారావత్ చందునాయక్ నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం సారపాక గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమే ధ్యేయంగా ముందు సాగుతానని, తనను గెలిపిస్తే ఐదేళ్ల పాటు సారపాకను అభివృద్ధి చేస్తానని అన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు



ప్రజాపక్షం/కోవేపల్లి: సోషల్ మీడియా ద్వారా సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత వాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని కారేపల్లి ఎస్‌ఐ గోపి ఓ ప్రకటనలో హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఏ గ్రూపులోనైనా ఇలాంటి పోస్టులు షేర్ అయితే, ఆ గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యుడిగా పరిగణిస్తామని తెలిపారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ వుంటుందని తెలిపారు. అనుచిత పోస్ట్‌లు ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలను సమాజానికి మంచిని చేకూర్చే విధంగా మాత్రమే ఉపయోగించుకోవాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కుల వివక్ష, అంటరాని తనంపై పోరాటాలు చేసిన యోధుడు పూలే



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కుల వివక్ష, అంటరాని తనంపై అలుపెరగని పోరాటాలు చేసిన యోధుడు మహాత్మాజ్యోతిరావు పూలే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్‌లో పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వ్యవస్థ రాజ్యమేలు తున్న రోజుల్లో, అంటరాని తనం పట్టిపీడిస్తున్న కాలంలో సామాజిక అసమానతలపై రాజీలేని పోరాటాలు చేసిన విప్లవ కారుడు పూలే అన్నారు. ఆనాటి సనాతన ఆచారాలను ధిక్కరించి బహుజనులు, దళితులు, మహిళలకు విద్యను అందించడం ద్వారానే వారి విముక్తి సాధ్యమని నమ్మి, పాఠశాలలు స్థాపించారని చెప్పారు. సత్యశోధన సమాజ్ ద్వారా మూఢనమ్మకాలపై ఆయన చేసిన యుద్ధం నేటికీ ఆదర్శం అన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మతోన్మాదం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణవిధానాలు పూలే ఆలోచనలకు పూర్తి విరుద్ధం అన్నారు. సామాజిక న్యాయం సమసమాజ స్థాపన కోసం పూలే చూపిన పోరాట పంథాలో ప్రతీ ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. పూలే స్ఫూర్తితో రాబోయే కాలంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేయడమే పూలేకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు పి సత్యనారాయణ చారి, కొక్కెల గడ్డ రామకృష్ణ, కె సోమయ్య, భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

**- తొలి విడతకు నేడే ఆఖరు తేది**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : గ్రామపంచాయితీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల పర్వం రెండో రోజు కూడా కొనసాగింది. తొలి విడతలో భాగంగా పలు కేంద్రాల్లో పలువురు తమ తమ అభ్యర్థిత్వాలను సమర్పించారు. రెండో రోజైన శుక్రవారం జిల్లాలో సర్పంచ్ అభ్యర్థులుగా .. వార్డు మెంబర్లుగా... నామినేషన్లు సమర్పించారు. దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ఎన్నికల సాధారణ పరిశీలకులు విశ్వేశ్వరెడ్డి నామినేషన్ల ప్రక్రియను స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికానికి సంబంధించి నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు శనివారం ఆఖరు గడువు కావడంతో నేడు పెద్ద ఎత్తున అభ్యర్థిత్వాలు దాఖలయ్యే అవకాశం ఉంది. తొలివిడత దాఖలైన నామినేషన్లకు డిసెంబర్ 11వ తేదిన ఎన్నికలు జరగనుండగా అదే రోజు సాయంత్రం ఫలితాలు వెలువరిస్తారు.

# సింగరేణిలో క్రీడలకు ప్రాధ్యాత ఇవ్వాలి






ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ప్రభుత్వ రంగసంస్థ అయిన సింగరేణి యాజమాన్యం సంస్థలో పనిచేసే ఉద్యోగులకు క్రీడలపై నైపుణ్యాన్ని పెంచేందుకు వీలుగా ప్రాధాన్యతను కల్పించాలని ఏఐటియూసి అనుబంధ సంగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో ప్రారంభమైన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ కబడ్డి పోటీలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో సింగరేణి ఆధ్వర్యంలో జరిగే కోల్ ఇండియా కబడీ ఇంటర్ కంపెనీ పోటీల ప్రారంభోత్సవ వేడుకకు హాజరైన ఆయన మాట్లాడారు. అన్ని ఏరియాల్లో కబడ్డీ ప్రాక్టీస్ చేసుకునే విధంగా సింతటిక్ కోర్టులు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా కబడ్డి, హాకీ, క్రికెట్ వంటి ఆటల్లో పాల్గొని గాయాలపాలైన క్రీడాకారులకు యాజమాన్యవేతనాలు ఆలస్యంగా చెల్లించడం వల్ల కుటుంబాల పోషణ భారంగా మారుతోందని, దీనిని పరిగణలోనికి తీసుకుని చెల్లించాలని డిమాండ్ చేశారు. 8 కోల్ మైన్స్ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని కోరాతూ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి వి మల్లిఖార్జున రావు, జై గట్టయ్య, వీరస్వామి, కత్తర్ల రాములు, సందబోయిన శ్రీనివాస్, మధు, కృష్ణ, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన మోస్టు వాంటెడ్ మావోయిసు చైతు

**- ఆయనతో పాటు మరో తొమ్మిది మంది**

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ జిల్లా జగదల్ పూర్‌లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నేత చైతు అలియాస్ శ్యామ్ దాదా పోలీసులు ఎదుట లొంగిపోయారు. ఆయనతో పాటు మరో పది మంది మావోయిస్టులు సైతం లొంగిపోయినట్లు బస్తర్ ఐజి సుందర్ రాజన్ తెలిపారు. దర్బా డివిజన్ ఇంచార్జ్ గా ఉన్న చైతు 2013 జిరామ్ వ్యాలీ దాడిలో 30 మంది కాంగ్రెస్ నేతలపై దాడి చేసి హతమార్చిన ఘటనలో ప్రధాన నిందితుడు. 2013 మే 15న జరిగిన దాడిలో చనిపోయిన వారిలో ప్రధానంగా ఆ రాష్ట్ర మంత్రి మహేందర్ ఖర్మ, కాంగ్రెస్ చీఫ్ నందకుమార్ పటేల్, విద్యాచరణ్ శుక్లా ఉన్నారు.

# ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**-నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
**-నామినేషన్ స్వీకరణ కేంద్రాలను తనిఖీ చేసిన పరిశీలకులు, కలెక్టర్**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఎన్నికల నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామరావు తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి ఎన్నికల సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామరావు పరిశీలించారు. చిమ్మపుడి, కోయచలక గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్బంగా పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన ఘట్టమని నామినేషన్ పత్రాల్లో ప్రతి అంశం సరిగ్గా ఉన్నాయో లేవో జాగ్రత్తగా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణ పరిశీలన అప్పీళ్ల పరిష్కారం, గుర్తు కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు గోడప్రతులు, ప్రచార వాహనాలకు అనుమతులు తీసుకోవాలంటే సంబంధిత మండల అధికారులను సంప్రదించాలన్నారు. నామినేషన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిపివో ఆశాలత, తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# రెండవ రోజు 85 నామినేషన్లు దాఖలు

**-నామినేషన్లకు నేడు ఆఖరు**









**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం రఘునాథపాలెం మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు 85 నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలో 37 గ్రామ పంచాయతీలకు గాను సర్పంచ్ స్థానాలకు రెండవ రోజు 28, 308 వార్డు స్థానాలకు గాను 57 నామినేషన్లు దాఖలయ్యాయి. వివిధ పార్టీల మద్దతుతో పలువురు సర్పంచ్ స్థానాలకు, వార్డు స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలుకు శనివారం తుది గడువు కావడంతో నామినేషన్లు ఎక్కువ సంఖ్యలో పడే అవకాశం ఉంది. అధికార పార్టీ నుంచి పోటీ చేసేందుకు పలువురు ఆసక్తి కనబరుస్తున్నారు. దీనితో ప్రతి పంచాయతీ నుంచి ముగ్గురు నలుగురు పేర్లతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్దకు అభ్యర్థుల ఎంపిక కోసం జాబితా పంపినట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ నుంచి కూడా పలువురు పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల స్వీకరణకు ఎటువంటి లోటుపాట్లు జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.

# వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాల సందర్శన



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని కొత్తూరు గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, తహసీల్దార్ రవిలు సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలిపారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారం 60కిలోలు కార్బన్ మోనాక్సైడ్, 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలిపారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మ జీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందన్నారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలిపారు. సింగిల్ సూపర్ ఫాస్పేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం వారు కొత్తూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాలేరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్‌ను తిలకించిన స్మార్ట్‌కిడ్జ్ చిన్నారులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల చిన్నారులు ఫిలాటెలి ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఖమ్మం నగరంలోని ఎన్నెస్పి కాలనీలో గల డిపిఆర్‌సి భవన్‌లో ఏర్పాటు చేసిన ఫిలాటెలి ఎగ్జిబిషన్‌ను శుక్రవారం స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల చిన్నారులు తిలకించారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన ప్రాచీన పోస్టల్ స్టాంపులను, ప్రాచీన నాణాలు, ప్రస్తుత నాణాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. పోస్టు కార్డులు, ఎన్వలాప్ కవర్లను పరిశీలించారు. పురాతన కాలం నుంచి మొదలు కుని ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న పోస్టల్ స్టాంపులను, నాణెలు తిలకించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో వివిధ దేశాల పోస్టల్ స్టాంపులు, ప్రాచీన కాలంలో వాడిన నాణెలను ఏర్పాటు చేయడం ఎంతో హర్షణీయమన్నారు. నేటి తరం చిన్నారులకు ఇలాంటి ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/మణుగూరుః** గ్రామ పంచాయతి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ పర్యవేక్షణను ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య శుక్రవారం మణుగూరు, పినపాక మండలాల్లో నిర్వహించారు. నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఆమె, అభ్యర్థులు నిబంధనలు, మార్గదర్శకాల మేరకు పత్రాలను సమర్పిస్తున్నారా అనే విషయంపై సవివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతి ఎన్నికల్లో అభ్యర్థుల వ్యయ వివరాలు అత్యంత పారదర్శకంగా, నిర్దిష్టంగా నమోదు కావాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి అభ్యర్థి ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవడం, అన్ని రకాల వ్యయాలు అదే ఖాతా ద్వారా నిర్వహించడం తప్పనిసరి అని గుర్తుచేశారు. వ్యయ లెక్కలను సమయానుకూలంగా సమర్పించకపోతే అభ్యర్థిత్వం రద్దుకు గురయ్యే అవకాశాలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. అభ్యర్థులు, ఏజెంట్లు ఎన్నికల నిబంధనలు పూర్తిగా పాటించాలని, ఎటువంటి ప్రచార వ్యయం అయినా సరైన రికార్డులతో నమోదు చేయాలని పరిశీలకురాలు సూచించారు. జిల్లా ఎన్నికల అధికారులతో సమన్వయంతో మిగిలిన నామినేషన్ ప్రక్రియను కూడా పర్యవేక్షిస్తామని ఆమె తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్‌లో ఎక్సలెంట్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/మణుగూరుః** కొత్తగూడెంలోని సెంట్ మేరీ పాఠశాల జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో భాగంగా ఎక్సలెంట్ విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్టుల ప్రదర్శనతో మెరిశారు. 53వ రాజ్యస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్‌బివిపి) 2025లో భాగంగా ఎక్సలెంట్ విద్యార్థులు వివిధ విభాగాలలో విజయకేతనం ఎగురవేశారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్‌పర్సన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్లు ఖాదర్, యాకూబ్, ఫరీఫ్‌లు అభినందించారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ పరిశీలించిన ఏసిపి



**ప్రజాపక్షం/పెనుబల్లిః** గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా మండల పరిధి లోని ముత్తగుడెం సరిహద్దు అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌ను శుక్రవారం రాత్రి కల్లూరు ఏసీపీ వసుందర యాదవ్, సిఐ సత్తుపల్లి రూరల్ ముత్తులింగం, వియం బంజరు ఎస్సై వెంకటేష్ తనిఖీ చేసి, సిబ్బంది కి సూచనలు చేశారు.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన



**ప్రజాపక్షం/దుమ్ముగూడెంః** గ్రామపంచాయితీ నామినేషన్ల సరళి పరిశీలనలో బాగంగా గురువారం జిల్లా ఎన్నికల అధికారి విసర్వేస్వర్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన పర్ణశాల,పెదనల్లబల్లి, క్లస్టర్లు పరిశీలవిచారు. ఈసందర్భంగా ఆయన ఎన్నికల రిటర్నిగింగ్ అధికారులకు గ్రామ పంచాయితీ అధికారులు తగు సూచనలు తెలిపారు. నామినేషన్లు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసే విదంగా తగు తర్యలు తీసుకోవాలన్నారు. హెల్స్ డెస్క్ ద్వారా పోటీసేచే అభ్యర్థులకు నామిషన్ నియమాలను తెలియ జేయాలన్నారు.కాగ రెండవ రోజు 27 సర్పంచ్,37 వార్డుసభ్యులకు పోటీ అభ్యర్దులు నామినేషన్లు దాఖలు చేసారు. ఆయన వెంట యంపిడిఓ ఎన్.వివేకరామ్ తదితరులు ఉన్నారు.

# సామాజిక సేవలో భాగస్వాములు కావాలి




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సామాజిక సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మండలంలోని రాయిగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బెల్లం కొండ సత్యనారాయణ మాధవి దంపతులు 18,500 రూపాయలు విలువ గల సౌండ్ సిస్టంను పాఠశాల సౌకర్యార్థం ప్రధానోపాధ్యాయులు బి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సౌండ్ సిస్టం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక కళా రూపాలను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు బెల్లంకొండ సత్యనారాయణ మాధవి దంపతులను స్ఫూర్తిగా తీసుకొని పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, జి.రాజు, పి.నాగేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, టి.నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్నానాల లక్ష్మీపురంలో మల్లు రామకృష్ణ నామినేషన్



**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ యువ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.